బానిసత్వం బరువైనదన్న సంగతి ఆత్మగౌరవంతో కూడిన శ్రమనుచూసిన తర్వాత కానీ అర్థం కాదేమో!

ఆరడుగులకు వొక్క అరించి తక్కువ యెత్తు, అందిన మేరకు భూసారాన్నంతా పీల్చినా పెద్దగా లావుకాలేని ముదురు సర్కారు తంప మొద్దులా శరీరం, ముప్పయ్యేళ్ళసర్వీసులో రాటుదేలిన గండుముఖం, అలవాటయిన వోర్పు యెప్పుడు జారిపోయి కోపం ముంచుకొస్తుందా అన్నట్లుండే చిన్నకళ్ళు, గద్దముక్కు, బింగి చెవులు, బీడీలతో, నానా సిగిరెట్లతో, దొరికిన 'మందు'లతో, నాటు తిట్లతో లావెక్కియా అన్నట్లుండే మొరటు పెదాలు, మోచేతులుదాటిన అరచేతుల తెలసాకూ, నలిగినా యిస్త్రీతో నీలుక్కున్న ఖాకి నిక్కరు, రిటయిరయ్యేందుకు సిద్ధంగా వున్న పదకొండో సైజు చెప్పులు, టోపీలేని వాలుగు పీచులు కన్పించే బట్టతల, లాటీకర్ర వుండాల్సిన కుడిచేతిలో ఖాళీ సింగిల్ మీల్స్ కేరియరు.

ఇదీ హోటల్లోకి ఆ మధ్యాహ్నం వచ్చిన కొండయ్య మఫ్టీ ఆకారం.

మఫ్టీ కొండయ్యనూ, అతని చేతిలోని మీల్స్ కేరియరును హోటలు ప్రొప్రయిటరు చూశేడు. "రెండు ఫుల్లు మీల్సు గొరుగుడు" అని మనసులో గింజుకొన్నాడు. గొణుక్కొన్నాడు. కడుపులోనే ఆయాదను కుక్కుకొన్నాడు.

"రా కొండయ్యా! కూర్చో" అంటూ మర్యాద చేసేడు.

కొండయ్య వొక ఖాళీ టేబులు దగ్గర కుర్చీ పర్దుకొని కూర్చున్నాడు.

అంతలోనే భోంచేసి, చేతులు తుడుచుకుంటూ వచ్చిన ఒక నడివయసాయన "మరీ యింత అధ్వాన్నమైన తిండి పెడితే యెలాగయ్యా? దేవుని దగ్గరే యింత అన్యాయమా?" అని వాపోయాడు.

ప్రొప్రయిటరు తన వ్యాపార కష్టాల్ని వెళ్ళబోసుకొన్నాడు:

"ఏం చెయ్యమంటావయ్యా? ధరలన్నీ పెరిగి పూడుస్తుండాయి. మీ రేమో దానిపైన దేవుడి దగ్గరేనా అంటారు. మేమేం మూట్లు గట్టుకుంటా వుండామా? ఇక్కడ మా పాట్లు మేం బడ్తా వుండాము. యెవరికి జెప్పేది? మీ బోటోళ్ళయితే వొక్కదినం కూడా హోటలు నడిపించలేరు."

నడివయసాయన యేమనుకున్నాడో యేమో. మూతి తుడుచుకుంటూ వెళ్ళిపోయేడు.

ఇది వింటూ "ధరలు పెరిగినా కొండమీది కొచ్చే జనం తరిగి సస్తారా? గడ్డిపెటి సంపాయించే గాడ్దె కొడుకులు పాట్లు పాట్లని కూస్తారు. గట్టిగా అడిగే నాకొడుకు లేడు" అని కొండయ్య మనసులోనే వాపోయాడు. అయితే ఆ హోటలు వ్యాపారపు పాట్లల్లో పోలీసుల్నికూడా ప్రొప్రయిటరు చేర్చిన సంగతి కొండయ్యకు తట్టలేదు.

టేబులు మీదుంచిన కేరియరందుకుంటూ సర్వర్ "సార్! యీ పొద్దు మా హోటల్లో రైసా? కూరలా? సాంబారా? మజ్జిగా? పెరుగు లేదు" అని అడిగేడు.


చిన్నకళ్ళలో. గద్దముక్కుతో ఆపాటికే తింటున్నవాళ్ళ ఆకుల్లోని భోజన పదార్థాల్ని కొండయ్య పరీక్షించే వున్నాడు.


"రైసూ-కూరలూ.సాంబారూపడెయ్యి' అన్నాడు

కేరియరును లోపలికి తీసుకొనివెడుతూ సర్వరు ప్రొప్రయిటరువైపు చూచేడు' "యీ తద్దినం యెప్పుడు తప్పుతుందా" అని లోలోపల హైరానా పడుతున్న ప్రొప్రయిటరు "తొందరగాకానీ" అంటూ సర్వరును పురమాయించేడు. అక్కసును అణచుకోలేక "ఈ పొద్దెవరు దిగినారూ?" అని దీర్ఘం సాగదీశాడు.

కొండయ్యలోకుళ్ళు కదిలింది. బూతుల గండకం వల్లించేడు:

"యెవరు దిగినారంటే? నామిండగాడు! మా డిపార్టుమెంటుపై ఆఫీసరు నా కొడుకు సుట్టం. వీళ్ళమ్మల్....డిపార్టుమెంటు మొగుళ్ళతోనే సస్తండాం. ఆపైన మొగుళ్ళకు మొగుళ్ళు మినిస్టర్లతో పెసల్ డూటీలనీ. బందోబస్తులనీ గాడ్దెసావు. ఈళ్ళంతా సాల్దని ఈళ్ళ కొడుకులూ. సుట్టాలూ, మందీ మార్బలం. కొండకు





# సందెకవళం

కేతు విశ్వనాథరెడ్డి

దిగుతారు యిక్కడంతా కారిపోతాందని! ఈ రోజింకా నయం. ఒక్క లంజకొడుకే దిగినాడు. మంద దిగలేదు. యెనకంబడి.

నిన్న మా పెద్ద మొగుడు డి. అయ్‌జీని సాగనంపినామా? ఆ మొన్న మంత్రిగా దొస్తే నిలువుగాళ్ళ సేనా? సల్లంగా కూసోని పైనా కొడుకుల ఫోన్లు. ఆర్డర్లు. తిట్లు! ఒకటా తిప్పట్లు? పెళ్ళాం బిడ్డ లున్నారనేది కూడా మర్చిపోవాల— యీ ముండమోపి వుద్యోగంలో. యీ పొద్దిటానా? రేపొద్దున యేనాకొడుకు ఏలంజతో దిగుతాడో తెల్దు. తుత్.... నీ యమ్మ.... యీళ్ళకు అడ్డమొచ్చినోని కాళ్ళు కడుపులు పటుకొని దొడ్డిదారిన దేవున్ని సూపించాలా? కేరియర్లు. పొట్లాలు మొయ్యాలా? యీ కేరియరెత్తుకోని మీలాంటోళ్ళను అడుక్కోవాలా? కొండమీద ఛాడోక్కవ్ ద్యూటీకన్నా కల్యాణకట్టలో గుండ్లు గొరిగేది మేలు"

"సార్ కేరియరు"

సర్వరు కేరియరు టేబులు మీదుంచి హెచ్చరించేడు.

కొండయ్య ఘోష అప్పటికి ఆగింది. వొక్కసారి తెలివి తెచ్చుకొన్నాడు. చుట్టు కలయచూశాడు. హోటలునిండా టేబుళ్ళ దగ్గర పసుపు బట్టలు పల్లెటూరి భక్తులే. తను మాట్లాడినందుకు యిబ్బంది లేదనుకున్నాడు. అక్కడే భోంచేయాలనుకున్నాడు. "యీ యేడ్పుగుంటి ముండా కొడుకు హోటలెందుకులే. పైగా పెరుగు కావాల" అనుకున్నాడు. కేరియరందుకొని హోటలుదాటి అడుగేయబోతున్నాడు.

"వొక్క పుల్లమీలు మిగిలింది" అనుకున్నాడు హోటలు ప్రొప్రయిటరు. అంతటితో ఆగలేదు కొండయ్య తిట్లు చెవులకు హాయిగా వున్నాయో ఏమో మరో అడ్డ ప్రశ్న వేసాడు:

"మీ డిపార్టుమెంటులో యిటాంటి దానికంతా ఫండు పెట్నారుగదా! యిన్ని పాటెందుకు ?"

ప్రొప్రయిటరు ప్రశ్నతో వెనక్కి వచ్చి కొండయ్య గట్టిగా అంటించేడు :

"ఇదేం మీలాంటోళ్లిచే యెలకిను పండనుకున్నావా ? మా డిపార్టుమెంటంటే అంత సులకననుకున్నావా? మా ఫండి నిన్నుకూడా మేపుతాందా ! వొక్క కేరియరు కూటికే యింత పులిసిపోతండావు!"

హోటల్లో వొకరిద్దరు నవ్వేరు. ప్రొప్రయిటరు నోరు పెగల్లేదు. ఎర్రబడ్డ కొండయ్య గండు ముఖాన్ని చూల్లేక, గల్లా పెట్టె తెరిచి మూస్తున్నట్లు నటించేడు.

"లమ్డీకొడుకు. ఆరేండ్ల కిందట దిగువ తిరపతిలో రోడ్డు పక్కన వడలమ్ముకునే వాడు కతఇ మాట్లాడతాడు" అనుకున్నాడు కొండయ్య. వీడి దగ్గర తప్ప మరో హోటలువాడితో తానిట్లా మాట్లాడగలడా అని ప్రశ్నించుకొన్నాడు. హోటలువాడి అదృష్టాన్ని, తన బ్రతుకునూ బేరీజు వేసుకుంటూ దగ్గర్లోవున్న మరో హోటలు మెట్లెక్కేడు కేరియర్లో పెరుగు వేయించుకొని, ఆ హోట

# మల్లెపందిరి

## నిద్రా మధురము

చౌర పంచాశికలో నాయికతో తాను గడిపిన క్షణాలు జ్ఞాపకం చేసుకుంటున్నాడు బిల్హణుడు.

"ఆవిడ కళ్ళు నిద్రతో సగం మూసుకుపోయాయి. అయినా మైకంలో ఏదో మాట్లాడుతోంది. వాటికి అర్థమూ లేదు అర్థం లేకపోనూ లేదు. ఆ మధురమైన అక్షరాలు నా హృదయంలో ఇంకా ధ్వనిస్తూనే వున్నాయి."

నిద్రార్థ మీలిత దృశో మదమంథరాణి
నాప్యర్థవన్తి న చయాని నిరర్థకాని
అద్యాపి మే మృగదృశో మధురాణి తస్యా
స్తాన్యక్షరాణి హృదయే కిమపి ధ్వనన్తి॥

—సౌభరి

ల్లోనే తానూ భోం చేసేడు ఆ హోటల్లో కొండయ్య తిట్ల గోడుకు అవకాశం రాలేదు' కేరియరు జోలెలాగా చేతిలో కదలుతోంటే కొండయ్య టి. బి. కాటేజీల వైపు నడిచేడు.

దారి పొడుగునా సనాతన అధునాతన భక్తజన సందోహం ఆటు యిటు. వస్తూ పోతూ, అక్కడి దృశ్యం మతాలు. పల్లెలు, పట్నాలు నగరాలు కిచిడీ చేసినట్లుంది,

కాలినడక భక్తులు—బస్సులు కార్ల భక్తులు

గచ్చపొద జుట్లు, గడ్డాలు - నున్నటి గుండ్లు.

పిలకలు, క్రాపులు స్టైప్ కటింగులు—పోనీలు, జడలు, కొప్పులు

దరిద్రంవోడే చింపిరిగుడ్డలు - ఖరీదైన దుస్తులు

బోసిమెడలు—దిగేసిన ఆభరణాలు-

నెత్తిమీత మూటలు, పెట్టెలు—చంకల్లో వేనిటీ బ్యాగులు, యేర్ బ్యాగులు

రకరకాల నామాలూ, బొట్లు—

గోవింద గోవిందలు—భక్తికేమాత్రం సంబంధం లేని మాటలు. వ్యవహారాలు యెవడో రోడ్డుమీద కాషాయరంగు గుడ్డల్లోని భక్తుడు. తనవెంటవస్తున్న పల్లెటూరి అమాయిక భజన సమాజంతో అంటున్నాడు.

"అబ్బ! అబ్బ! కలియుగ వైకుంఠమంటే యిదే! ఎంతెంత దూరాల్నుండి యెంతెంతమంది భక్తులు? ఏం వైభోగం? ఏం స్వామి మహత్తు?

ఆ మాటలు కొండయ్య చెవిన బడ్డాయి అంతవరకు తమను తిప్పలు పెట్టేందుకు కొండమీదికొచ్చేవాళ్ళను, చెడతిట్లు తింటూ వస్తున్నాడు. ఆ మాటలతో దేవుడి పవరును గురించి ఆలోచించటం మొదలు పెట్టేడు.

"ఈ దేవుడి పవరు సానా గొప్పది. పోలీసోడి పవరుకు పులిస్టాపు లేనట్టే. యీ దేవుడి పవరుకూ పులిస్టాపు లేదు. పోలీసోడి పవరు దెబ్బకు కేరియరునిండింది దేవుడి పవరు దెబ్బకు హుండీ నిండే మాదిరి."

కొండయ్యకు పోలిక బాగానే వుందనిపించింది. మొరటు పెదాల మధ్య నవ్వుకున్నాడు. వొంటబట్టిన భక్తి తత్వంవల్ల "తప్పుతప్పు పోలీసోడి పవరుతో స్వామి మహత్తును పోల్చకూడదు" అనుకున్నాడు అంతలోనే కొండయ్యకు తన డిపార్టుమెంటు కేడర్లు గుర్తుకొచ్చాయి.

"తనమీద యస్సయి, ఆపైనసి. అయ్యి. డిప్పై యస్పి. యస్పీ. డియ్యయిజీ. అయిజీ. హోం మంత్రి. ముఖ్యమంత్రి మధ్యలో గుమస్తాలు సెక్రటరీలు! ఆ సైన? తన పవరెవరి సేతిలో వున్నట్టు? కేరియ రెవరి పవరుతో తాను మోస్తున్నట్లు? యెవరి కోసం మోస్తున్నట్లు ? యెందుకోసం మోస్తున్నట్లు ?"

యేదో ఆధారముండాలే కానీ ఆలోచనలకు కొదవుండదు. యీరకం సందర్భాలొచ్చినప్పుడల్లా. గత ముప్పయేళ్ళ "ప్రజాసేవ"లో కొండయ్య యెన్నో మార్లు పవరు ఆలోచనలు చేశేడు. తన పవరు కీలకం మాత్రం యింతవరకు పూర్తిగా అర్థమె చావలేదు.

కొండయ్యకు బీడీ పీకాలనిపించింది. స్లాకు జేబులోకిచెయ్యి పోనిచ్చాడు జేబులో ఖాలీ మంగళూరు గణేశ్ బీడీకట్ట కాగితం చేతికొచ్చింది. నిక్కరు యెడమ జేబులోకి చెయ్యిపెట్టేడు. పది రూపాయల కాగితం తగిలింది. వో సిజరు పేకెట్టు, అగ్గిపెట్టె కొనుక్కొన్నాడు, చిల్లర తీసుకొన్నాడు. నిక్కరు జేబులో కొంత పడేశాడు. మిగతా స్లాకు జేబులో వేసుకున్నాడు.

రెండో సిగరెట్టు పీకపారేసి, కాటేజీ చేరేడు.

కాటేజీలో చల్లని వాతావరణం. టేబులు మీద టేపు రికార్డరులోంచి మహేశ్ యోగి వుపన్యాసం వస్తోంది. ఆ రోజు "డిపార్టుమెంటు అతిథి" సుబ్బారావు మంచంపై పడుకొని. ఆ వుపన్యాసాన్ని శ్రద్ధగా కళ్ళు మూసుకొని వింటున్నాడు. ఇంగ్లీషు లెక్చరరు కావటంవల్ల, సుబ్బారావుకు మహేశ్ యోగి యింగ్లీషు. చిన్మయానంద యింగ్లీషు జలపాతంలా వుండటం లేదనిపిస్తోంది. అయినా యిటీవల భావాతీత ధ్యానంపైపు మనసు మొగ్గిన కారణంగా, మహేశ్ యోగి యింగ్లీషు జ్ఞానబోధలో యేదో అనిర్వచనీయమైన లోతూ, సారం వున్నాయని తోస్తోంది. సుబ్బారావుకు మధ్య మధ్య. వుదయం "దర్శించినస్వామి రూపం" కళ్ళల్లో మెదలుతోంది. మాయావాదానికీ, దేవీస్తుతికీ లంకె వేసిన శంకరాచార్యుడిలాగా, భావాతీత ధ్యానానికీ "స్వామిరూపాని"కీ లంకె వేయటానికి ప్రయత్నిస్తున్నాడు. "పార లౌకిక సత్తా" అంటూ 'లౌకిక సత్తా" మీదనే వున్నప్పుడు పాపం సుబ్బారావంతకంటే యేంచేస్తాడు?

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండి పోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి Address :

Samaj Kalyan (R.L. 78)
(P. o.) Katri Sarai (Gaya)

సుబ్బారావు పమాధిని కొండయ్య చూశేడు. లోలోపల మంటలు కక్కుకున్నాడు. "కూకుంటే పెట్టే నా కొడుకు లున్నప్పుడు. అంతా కళ్లుమూసుకొని తపస్సులు సెయ్యొచ్చు" అనుకున్నాడు. కేరియరును టేబులు మీదుంచి "అప్పామీల్సు తెచ్చినా" అని మెల్లిగా అన్నాడు.

సుబ్బారావు యిహలోకంలోకి వచ్చేడు. టేపు రికార్డరు ఆపేడు. మౌనంగా భోజనానికి కూచున్నాడు. కొండయ్య లోలోపల తిట్టుకుంటూ వడ్డిస్తున్నాడు.

"అన్నం. కూరలూ అవీ చాలా బావున్నాయి" అన్నాడు సుబ్బారావు మెచ్చుకోలుగా.

"అప్పా"

"కేరియరు మీల్సు కొండమీద చాలా బావుందే"

"బాగానే వుంటుందప్పా"

"ఇంత చిక్కటి పెరుగు రాజమండ్రిలోకూడా దొరకదే"

"మీకని. స్పెషల్‌గా అన్నీ తెచ్చానప్పా"

సుబ్బారావు మరి భోజనం విషయం మాట్లాడలేదు. తృప్తిగా భోజనం ముగించేడు. టైం చూసుకున్నాడు. "యేడుగంటలకు తిరుమలా ఎక్స్‌ప్రెస్‌ను అందుకోవాలి. యీ పాటికి యస్సయి రిజర్వు చేయించి వుంటాడు. యీలోగా మళ్ళీ వోమారు దర్శనం చేసుకోవాలి" అనుకున్నాడు. కొండయ్యతో అదేఅన్నాడు

"వీలుంటే మళ్లీ వోమారు స్వామిని దర్శించుకోవాలి."

తనను మళ్లీ రమ్మంటాడేమో అని కొండయ్య గుండె గుభేలుమంది. పొద్దున దొడ్డిదారిన దర్శనం చేయించేవేళకు తల ప్రాణం తోకకు వచ్చింది. వొకడన్నే అన్నాడు.

"దేవుణ్ణి పోలీసోళ్ళకే తెర్సిపెట్టుకోని వుండామా" అని. అది జ్ఞాపకం వచ్చి కొండయ్య నీరసంగా అన్నాడు :

"సరేనప్పా : పొద్దున దర్శనం బాగా అయిందా ?"

"చాలా బాగా చేయించావుకొండయ్యా- అన్నట్టు నువ్వు భోంచేశావా ?"

"భోంచేసినా నప్పా. మీరు భోజనానికి వద్దన్నా బలవంతంగా డబ్బిస్తిరి. యిది గోండి మిగిలిన చిల్లర"

కొండయ్య స్లాకు జేబులోంచి తీసి యిస్తున్న చిల్లరను సుబ్బారావు తీసుకోలేదు. దయగా అన్నాడు :

"వుంచు కొండయ్యా. మాలాటి వాళ్ళె వళ్ళో వొకళ్ళు వస్తుంటారు. నీ భోజనం


పాస్ గ్యారంటీ

ఏ విద్యార్హత లేకపోయిననూ (డైరక్టు) B. A., B. com

పాస్ కావచ్చును

ఆంధ్రా యూనివర్శిటీ

ఫెయిల్ అయిన ఫీజు వాపసు చెయ్యబడును

*1978, 1979 మా పరీక్షా ఫలితాలు 100%*

పోస్టలు/ఓరలు కోచింగ్ కలదు. వివరములకు రు. 3/-M. O. చేయండి

**విజయా ట్యుటోరియల్ కాలెజి**

గూడూరు, నెల్లూరు జిల్లా ఏ. పి.





శుభవార్త

నాడీ ప్రవీణ, దీర్ఘరోగ నిపుణులు

**డా॥ ఎస్. ఎస్. రావు, M. B. H. R. M. P.**

గారిని సంప్రదించండి.

**రావూస్ ప్రోడక్ట్సు & క్లినిక్,**

ప్లాట్ నెం. 471, జూబ్లిహిల్సు కో-ఆపరేటివ్ సొసైటీ

బిల్డింగ్సు, బంజారాహిల్సు ఎక్స్‌టెన్‌షన్.

హైదరాబాద్-500 034 (నాంపల్లి నుండి బస్సు రూట్ 185)

శరీర బలహీనత, పూబగా పెరుగుటగాని, చిన్నప్పటినుండి ఏ మందువలన లావుకాకపోవుట, అంగములు వుండవలసిన సైజులో వుండకపోవుట, నరముల బలహీనత, మానసిక వ్యాధులు, ఫిట్సు, భయం, గుండెదడ, రక్తప్రసరణ ఎక్కువగావడం లేక తక్కువ గావడం, సర్వవిధములగు దగ్గులు, ఉబ్బసం, పొత్తికడుపు ఎత్తుగాపెరగడం, జలోదరం, కడుపునొప్పి, గ్యాస్టిక్ ట్రబుల్స్, లివర్ జబ్బులు, కడుపులో గాలిచేరుట, స్త్రీల ముట్టుకట్టునొప్పి, కసుమవ్యాధి(ఏ రంగైనాసరే), మూత్రవ్యాధులు, మూలశంక, సుఖవ్యాధులు, స్త్రీలకుగాని, పురుషులకుగాని ఒకరిపై ఒకరికి విముఖత, పిల్లలు లేకపోవుట, పీపునొప్పి, నడుమునొప్పి, కీళ్ళవ్యాధులు, వాపు, నీరుచేరుట, చర్మవ్యాధులు, పుండ్లు, ఎక్కడైనా చర్మము దళసరి ఎక్కుట, బోదవాపు, జ్వరం, పక్షవాతం మొదలైన వ్యాధులు దీర్ఘవ్యాధులుగా పరిణమించినపుడు మాత్రమే వీరు చికిత్స చేయుదురు. తరుణ వ్యాధులు వీరు తీసుకోరు.

సంప్రదించు కాలం : ఉ. 7 గం. నుండి సా. 5 గం. వరకు

పరీక్ష ఫీజు రు. 15/- చికిత్సకు అదనం.

ప్రతినెల క్యాంపులు : 5వ తేదీ కర్నూలు— న్యూ ఉడిపి హోటల్, పెద్దమార్కెట్ వద్ద; 6వ తేదీ గుంతకల్— శ్రీలాడ్జి; 7వ తేదీ కడప— ద్వారకాలాడ్జి; 8వ తేదీ తిరుపతి—భీమాస్‌అనెక్స్‌లాడ్జి; 9, 10 తేదీలు మద్రాస్—కోమల విలాస్, నెం. 5 ఫ్రాన్సి జోసఫ్‌స్ట్రీట్ (జి.టి.); 11వతేదీ నెల్లూరు—హోటల్ సింహపురి; 12వ తేదీ గుంటూరు—ఉడిపిశ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్. 13, 14 తేదీలు రాజమండ్రి— శాంతినివాస(మెయిన్‌రోడ్); 15, 16 తేదీలలో వైజాగ్ —బృందావన్‌లాడ్జి; దాబాగార్డెన్స్ 17వ తేదీ విజయవాడ— మోడరన్‌కేఫ్ లాడ్జి (గాంధీనగర్); 18వ తేదీ ఖమ్మం —మయూర్ కేఫ్ (శేషమహల్‌లాడ్జి); 19వ తేదీ వరంగల్ —హోటల్‌నటరాజ. 20వ తేదీనుండి హెడ్డాఫీస్.

ఖర్చుంచి కదా; మీ జేబుల్లోది యెంతని ఖర్చు పెడతారు?"

క్షణకాలం కొండయ్య రాటుదేలిన మనస్సు కలుక్కుమంది. కేరియరు తెమ్మని సుబ్బారావు యిచ్చిన పదిలో కేరియరు మీల్సు బిల్లుకు సరిపోయే విధంగా తాను సిగరెట్లు కొన్నదీ, చిల్లర నిక్కరు జేబులో వేసుకున్నదీ, మిగతా చిల్లర మాత్రమే యివ్వటానికి పూనుకున్నదీ కొండయ్యకు గుర్తుకొచ్చింది.

సుబ్బారావు బయటికి వెళ్ళటానికి రెడీ అయ్యేడు.

"కొండయ్యా! నువ్వు కాస్త రెస్టు తీసుకో. నేనలా వెళ్ళివస్తా" అన్నాడు.

మరో సందర్భంలో నయితే "మీకు రెస్టుగానీ మాకేం....లో రెస్టా" అనుకొని వుండేవాడు. యిప్పుడనుకోలేక పోయేడు. మనస్ఫూర్తిగా అన్నాడు:

"మాకేం రెస్టప్పా? మీరు తీసుకోండి"

"నాకు మధ్యాహ్నం నిద్ర అలవాటు లేదులే. నాలుగున్నర కొచ్చేస్తా. వెళదాం"

"గుడికేనా అప్పా"

"ఆ"

"పోదాం పదండప్పా"

సుబ్బారావు యేమనుకున్నాడో యేమో "నువ్వుండు. నేనే వెళ్ళివస్తా" అన్నాడు. కొండయ్య బలవంతంగా వస్తానని అన లేదు.

సుబ్బారావు గుడివైపు బయలుదేరి వెళ్ళేడు. అతని జేబులో దర్శనానికి మరో వుత్తరంవున్నట్టు కొండయ్యకు తెలియదు.


వుదయం నుంచీ జరిగిన సంగతులు కొండయ్య మనసులో మెదిలేయి. తిరుమలకు కొత్త కాబట్టి. తోడెవరినైనా పంపమని యస్పియిని సుబ్బారావడగడం. యస్పియి తననుపంపడం. బస్సుటిక్కెట్లు డబ్బు సుబ్బారావే యివ్వడం. వస్తూనే తాను కాటేజీ బుక్కు చెయ్యడం, దర్జాగా భోజనం తెమ్మనకుండా డబ్బిచ్చి మరీ తెమ్మనడం, యిప్పుడు తాను వస్తానన్నా వంటరిగా గుడికి వెళ్ళడం గుర్తుకొచ్చేయి. "కొండకొచ్చే ఆఫీసర్లూ, వాళ్ళ బంధువులూ యిట్లాఅయితే తిప్పలే ముంటాయి" అనుకున్నాడు. మామూలుగా కొండకొచ్చే వాళ్ళు యెన్నెన్ని తిప్పలు పెడతారో ఆలోచిస్తోంటే, ఆ మధ్య అనుభవం కొండయ్యకు గుర్తుకొచ్చింది.

నెల రోజుల కిందట హోం డెప్యూటి సెక్రటరీ కొడుకు భార్యా బిడ్డలతో కొండ కొచ్చేడు. ఆ రోజు సిఅయి కూడా కొండ పార్టీవెంట వున్నాడు. అయ్యగారు అమ్మగారెంత చెబితే అంత, అయ్యగారికి తిన గలిగినంత ప్రసాదాలు కావాలి. అమ్మగారు కనపడ్డ రాళ్ళకంతా దండాలుపెట్టాలి. చేతుల నిండుకూ యెవరెవరికో హైదరాబాదులో పంచడానికి మహాప్రసాదం పొట్లాలు కావాలి. పిల్లలు ముగ్గురయినా పిల్లి రాక్షసులు! యేడాది మూడో పిల్ల మరీ బ్రహ్మరాక్షసి. గుళ్ళోకి వెళుతూనే గుడి దద్దరిల్లేట్లు గీపెట్టింది. తల్లి వెంటనెకొండయ్యకు అందించింది. సిఅయి మిగతా వాళ్ళకు దర్శనం తీరిగ్గా చేయించి పుణ్యమంతా మూటగట్టుకొని వచ్చేవేళకు ఆపిల్ల కొండయ్యను మూడు చెరువుల నీళ్ళు త్రాగించింది. "ఈ బ్రతుకొద్దురా నాయనా దేవుడా" అని మొత్తుకున్నాడు. ప్రసాదం లడ్డు ఆ పిల్ల నోట్లో వేయడంతో, ఆవురావురుమని తీపి చప్పరించి, జొల్లు కార్చుకుంటూ కాస్త దారి కొచ్చింది. అమ్మగారొచ్చాక "పిల్లల కంతతీపి పెడతారా" అని కేకలేసింది. యింగ్లీషులో అర్థంకాని తిట్లు తిట్టింది.

ఇది చాలదన్నట్టు పెద్దవాడు—చిక్కినా కొండలడ్డులా వున్నవాడు—గెంతుతూ నడుస్తోంటే, గుడి తడినేలమీద జారిపడ్డాడు. బాధలోకూడా కన్న అమ్మనూ, నాన్ననూ పిలవలేదు. "అంకుల్....అంకుల్" అని ఏడుస్తూ సిఅయివైపు చేతులు బాచేడు—

## విద్యుత్ శక్తిని వెదజల్లే పెండ్లి శుభలేఖలు

ఒకాసాలోని మత్ సుశిష్ట బ్యాటరీ ఇండస్ట్రియల్ కంపెనీవారు ప్రపంచంలో మొట్టమొదటి సారిగా ఒక విచిత్రమయిన, వినోదకరమయిన గ్రీటింగు కార్డులను తయారుచేశారు. ఈ గ్రీటింగ్ కార్డులను తెరచేటప్పటికి మిరుమిట్లు గొలిపేటట్లుగా అక్షరాలు మెరుస్తవి. కాంతిని వెదజల్లే మూడు 'డైయోడ్స్'తో వీటిని తయారు చేస్తారు. రెండు మిల్లీమీటర్ల మందము గల పేపరు బ్యాటరీలు వీటిలో ఇముడ్చబడి వుంటవి. ఒక స్టాండర్డ్ గ్రీటింగు కార్డు బరువు 85 గ్రాములు వుంటుంది. మూడు వోల్టులు గల మూడు డైయోడ్స్ వరుసగా 20 గంటలపాటు శక్తిని ఇస్తాయి. ఒక సంవత్సరంపాటు ఈ కార్డులకు చైతన్యం వుంటుంది.



తన రక్షణ చూచేది తల్లిదండ్రుల పరిచారకులే అన్నట్టు: కొండయ్యే తన పిల్లల కట్లా సేవలు చేయడం గుర్తు కొచ్చిందో యేమో. సిఅయి కొండయ్య వైపు చూసి పిల్లవాణ్ణి యెత్తేడు. అవస్థలు పడుతూ నడిపించాడు. యీలోగా అమ్మగారు మళ్ళీ దర్శనం చేసుకోవాలనుకున్నారు. గుడి తలుపులు మూస్తున్నారు. సిఅయి తన్ను తరిమేడు. పరుగో పరుగు మోకాలెక్కడో కలుక్కుమంది. మొన్న మొన్నటికా—నీ కుదురుకోలేదు.

ఇది గుర్తుకొచ్చి సుబ్బారావును గురించి కొండయ్య మంచిగా ఆలోచించకుండా వుండలేకపోయాడు. ఆ ఆలోచనల వల్లా, అలసటవల్లా నిద్ర పట్టింది. వరండాలో నేలమీదే వారం రోజుల తర్వాత కంటికి నిండుగా నిద్ర పోయేడు.

నాలుగున్నర గంటల ప్రాంతంలో సుబ్బారావు తిరిగి వచ్చేడు. గదిలోని తన సామాన్లన్నీ తనే సర్దుకున్నాడు. ఆ తర్వాత తనే కొండయ్యను నిద్ర లేపేడు.

ఇద్దరూ బస్ స్టేషన్ చేరుకున్నారు. అప్పుడే బస్ దిగి యెదురుగ్గా హడావిడిగా వస్తూ మరొక మఫ్టీ కానిస్టేబుల్ వాళ్ళకు

ప్రఖ్యాత నవలా రచయిత్రి
రంగనాయకమ్మ
పెద్ద కథ
**'బూడిదలో పన్నీరు'**
త్వరలో ప్రారంభం!

కన్పించేడు. ముందుగా సుబ్బారావువైపు తిరిగి అన్నాడు.

"సార్! ట్రెయిన్ టికెట్టు రడిగావుంది. మా యిస్పయి చెప్పినాడు. మీవెంట నేనొస్తాను. కొండయ్య యిక్కడే వుండాల సార్."

సుబ్బారావు సమాధానంగా నవ్వేడు.

కానిస్టేబుల్ తెచ్చిన చావు కబురుకు కొండయ్య వులికి పోయేడు. సుబ్బారావు వైపు, సోదర కానిస్టేబులు వైపు మిర్రి మిర్రి చూశేడు.

"ఒక్కమాట సార్" అంటూ సోదర కానిస్టేబుల్, కొండయ్యను పక్కకు తీసుకెళ్ళి మెల్లిగా చెప్పేడు.

"మన మంత్రిగారి పి.యే. పార్టీ వస్తాంది. పి.యే మామా, అత్తా వాళ్ళ అత్తా, మామా వస్తుండారు."

"భోగమిల్లు కొల్లబోతాంటే సన్యాసులు గోసులిప్పుకోని వస్తారంట! నీ యమ్మ.... ఉద్యోగం...."

కొండయ్య పరిసరాల్ని మరచి బండ తిట్లకు దిగేడు.

సోదర కానిస్టేబుల్ నెమ్మదిగా నచ్చ చెప్పేడు.

"పైవోళ్ళ ఆర్డరు. తిడితే నోరు నొప్పేగానీ యేం వొరుగుతాది. వొక గంటలో రెడ్డెప్ప తీసుకొస్తాడు. వాళ్ళను, కిందనుంచే టి.బి.సి థర్టీన్ బుక్కు చేసినాంలే. నువ్వు ఆడుండి కేరియర్లు రెడీగా పెటుకో. కొండమీద మీల్సు యీ మద్దెన నువ్వేగదా చూశేది? రెడ్డెప్ప మిగతా చూసుకుంటాడు— దేవుడి దర్శనమూ అవీ."

సోదర కానిస్టేబులు, సుబ్బారావును తీసుకొని వెళ్ళిపోయేడు. సుబ్బారావు కొండమీద నుంచీ యే శాంతిని మోసుకపోయాడో కానీ, కొండయ్యమాత్రం అశాంతితో కుతకుతలాడిపోయేడు.

ఆరు గంటలకు రెడ్డెప్ప నలుగురు



ముసలాళ్ళను వెంటబెట్టుకొచ్చేడు. వచ్చి రాగానే మంత్రి పి. యే. అత్తగారు కొండయ్యను పిలిచింది :

"చూడబ్బాయి ! మాకు భోజనాలు అవీ చూసేది నువ్వేనటగా ?"

"అవునమ్మగారు."

"ఇక్కడ కారమూ అదీ యెక్కువ వాడతారు. కాస్త చూసి మరీ తెద్దూ."

"అట్లాగే అమ్మగారూ."

"అయ్యగారికి రాత్రిళ్ళు పెరుగు వేసుకుంటే జలుబు చేస్తుంది. వేడి పాలు గిద్దెడు వట్రా.

"సరే నమ్మగారూ."

"ఈ పెద్దాళ్ళిద్దరూ పళ్ళు తింటారు. అరడజను ఆపిల్లు. డజను బత్తాయిలు, మంచి స్వీట్లు అరకేజి...."

ఆ లిస్టు యెంతకీ తెగలేదు. రేపుదయం టిఫిన్ ఏదుండాలో ముసల్ది యేకరువు పెడుతోంది. కొండయ్యకు బొడ్డులోంచీ కోపం రేగుతోంది.

"సరే నమ్మగారూ" అంటూనే వున్నాడు.

అంతలో పి. యే. మామగారు తగులుకున్నారు: "నీ పేరు కొండయ్యేనటోయ్."

"అవ్వా."

"యిద్దరు కానిస్టేబుళ్ళను తోడిచ్చారన్నమాట. మీ యిన్స్పెక్టర్ః పోయినమారు సిఐయి మా వెంట స్వయంగా వచ్చాడు. మమ్మల్ని టాక్సీలో తీసుకొచ్చేడు. యిప్పుడు ఈ బస్సులో కూలేశారు. పోయినమారు గెస్ట్‌హవుస్‌లో దించి యిప్పుడు ఈ కాటేజీలో పడేసేరు."

"అవ్వాః రష్‌గా వుందవ్వా కొండమీద."

"వుంటుందనేగదోయ్ మీకు జెప్పేది. ఆ పాత సిఐయి మర్యాదస్తుడు. యితగాడెవడో రిక్రూట్ః యెవర్ని యెలా గౌరవించాలో తెలీని కుర్రకుంకలు డిపార్ట్‌మెంటులో చేరారోయ్"

"అవునవ్వా"

ఈ మధ్యలో పి. యే. అత్తగారు జోక్యం కల్పించుకొని యేదో పురమాయించింది. నలుగురూ దయ్యాల్లా పట్టుకున్నారు. అదనీ యిదనీ ఆరుసార్లు కొండయ్యను బజారుకు తిప్పేరు. వొకటే నస. కొండయ్యకు వోర్పు పోయింది. అరిగి. బరస్ట్ కావడానికి సిద్ధంగా వున్న టైరులా తిరగడం మొదలు పెట్టేడు.

ఆ రాత్రి యెనిమిది గంటల ప్రాంతంలో, వొక డబుల్ కేరియరు. మరొక సింగిల్ కేరియర్ శంఖుచక్రాల్లా రెండు చేతుల్లో పట్టుకొని, కొండయ్య కాటేజీ నుంచి బయటికొచ్చేడు. వోమూల బీడీ కాలుస్తున్న రెడ్డెప్పను చూసి "నన్ను పీక్కు తింటున్నారు. తిండికి. రేపు గుడిలో నీ సావుందిలే. యీ ముసలోళ్ళు హైదరాబాదు చేరయినా తంటాలు పెట్టే రకం" అనుకున్నాడు.

రెడ్డెప్ప. కొండయ్యను చూశేడు. దగ్గరకువచ్చి మళ్ళీ ఓ పది యిచ్చి చెప్పేడు.

"ఈ పదికి బిస్కట్లు. పండ్లూ అవి పట్టుకరా. వాటిని వూరికిచ్చేవాళ్ళు యాడుండారు? యెన్నిటికని సస్తాం. యప్పయి యాభై నా సేతిలో పెట్టినాడు. నేనూ యాభై మిడక్కిచ్చినా. అప్పుడే మువ్ఫయి ఖర్చయిండి. ఈ ముసలోళ్ళు సూస్తే తిండికోసమే వచ్చినట్లుంది. రేప్పొయ్యేముందు లడ్లు, వడలు, పటాలు, బొమ్మలు, కాశీదారాలు యేమడుగుతారో పంపిందాకా మనకు సావే."

రెడ్డెప్పవైపు కొండయ్య తన చిన్న కళ్ళతో చూశేడు. ఆ కళ్ళల్లో యాసకొటొచ్చినట్లు కన్పిస్తోంది. పెదాలు విప్పబోతున్నంతలో మంత్రి పి. యే. మామ ముసలి పిలుపు వచ్చింది. రెడ్డెప్ప కాటేజీ వైపు వరుగెత్తేడు.

మఫీలో తనపై అధికారం. ఆర్డర్లకు నిదర్శనంగా కొండయ్య చేతుల్లో రెండు కేరియర్లు. ఉదయం వెళ్ళిన హోటళ్ళు తప్పించి, మరో పెద్ద హోటలు మెట్లెక్కేడు. రెండు కేరియర్లను ప్రొప్రయిటరు టేబులు మీదుంచేడు. నోరు మెదిపే వోపిక కూడా లేదు. ఒక టేబులువద్ద కూలబడ్డాడు.

ఒక సర్వరు కేరియర్లందుకొని లోపలికి వెళ్ళేడు. మరొకడు కొండయ్యకు వడ్డిస్తున్నాడు. మూగగా కొండయ్య తింటున్నాడు. కొండయ్యను ఆ పోజులో యెన్నడూ చూడని ఆ హోటలు పాత సర్వరుకు నవ్వొచ్చింది. ఆపుకోలేకపోయాడు. యీ మధ్యనే చేరిన కొత్త సర్వరుతో యేదో మెల్లిగా చెప్పేడు. కొత్త సర్వరు బిగ్గరగా. తెరలు తెరలుగా నవ్వేడు.

అందరి చూపూ వాళ్ళవైపే. ప్రొప్రయిటరుకు చిరాకేసి కేకలేశేడు.

"కాసేపు తీరిక దొరికితే యిది హోటలని మర్చిపోతారు. సినిమా హాలనుకుంటారు. యీ మధ్యన బాగా తిండెక్కువయింది"

కొత్త సర్వరందుకున్నాడు :

"మేమేం తిరిపెమెత్తుకోవడం లేదు. పన్జేస్తున్నాం, తింటున్నాం."

సర్వరు సమాధానం ప్రొప్రయిటర్ నసాళాని కంటింది ; కొండయ్య కెక్కడో తగలరానిచోట తగిలింది. చేరి వారమైనా. యిద్దరు మనుషుల పనిచేసే వాణ్ణెం చెయ్యాలో ప్రొప్రయిటరుకు తోచలేదు. కొట్టకుండా తిట్టకుండా నిజం పలికినవాణ్ని యే బొక్కలో తొయ్యాలో కొండయ్యకు తోచలేదు.

కొండయ్య తీక్షణంగా తన చిన్న కళ్ళతో సర్వరును చూశేడు. సర్వర్ నిబ్బరంగా చూశాడు. యేదోకదిలింది. తిట్లకు గొంతు పెగల్లేదు అన్నం సయించలేదు. కేరియర్ల బరువందుకొని బయటపడ్డాడు.

బయట అప్పుడు అదేమో భారీ పెట్టుబడి పెట్టి తీసిన సంవరంగుల పౌరాణిక చిత్రంలోని వైకుంఠం సీనులా వుంది తిరుమల. కరెంటు దీపాల ఛమక్ ఛమక్ కాంతుల్లో భక్తుల రాత్రి మాయగా వుంది.

భక్తుల మాయరాత్రిః ఈ సేవలు రేపు మరే అధికారం సకుటుంబానికో, మాపు మరే ఆర్డర్ల సపరివారానికో కొండయ్యకు దిక్కు తోచడం లేదు, సర్వరు నిజం పలుకు మనసును నిలువునా కాలుస్తోంది. రెండు నిండు కారియర్లు "ఇంతింతై ...." వోపలేనంత బరువవుతూ. బరువవుతూ విసిరి కొట్టబొయ్యేంత దుర్భరమవుతూ ...

★


# శ్వేతవర్ణపు మచ్చలు



క్రొత్తగా కనిపెట్టబడినది మచ్చంపై కొద్దిగా మందు వేసినట్లయితే వాటిమీద ఉన్న మలినం శీఘ్రంగా వదులుతుంది. ఆ మచ్చల యొక్క రంగు మారిపోయి అసలు చర్మంలో కలసిపోతుంది. ఒక్కసారి వాడండి మరియు దాని ప్రభావాన్ని చూడండి.

SHYAM AYURVED BHAVAN
P.O. KATRI SARAI (GAYA)



ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియస్టర్ చీరలు
★ ఫుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, 2x2 రూబియాలాన్సు
★ స్కూలు యూనిఫారంలు ... వగైరాలకు
విజయ షోరూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట ...... విజయవాడ-2.